## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:338 | ఆదివారం జూలై 12, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## వియత్నాంలో ఘోర ప్రమాదం

- పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి
- పలువురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స
- విహార యాత్రకు వెళ్లిన తెలుగువాలో పలువురు మృతి
- మృతుల్లో కడప, మచిలీపట్నలంకు చెందిన వారు
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ..హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు

వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం

2లో

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

### ఈ ప్రయాణం ముున్ముందు మరింత విజయవంతమవుతుంది



- ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం
- న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ

భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభిం చేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

2లో

### మోడీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు

- మధ్యలో ఇతరుల జోక్యం కోరుకోరు
- మీడియాను దూరంగా పెట్టడంపై జర్నలిస్ట్ ప్రశ్న
- విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ జవాబు

2లో

ఆక్లాండ్,జులై 1: ప్రస్తుతం మూడు దేశాల పర్యటనలో భాగంగా న్యూజిలాండ్‌లో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పొలిటికల్ కమ్యూనికేషన్ స్టైల్‌పై అంతర్జాతీయ మీడియా నుంచి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. భారత రాయబార కార్యాలయ అధికారులతో జరిగిన ఓ ముఖాముఖి సమావేశంలో, ఓ స్థానిక జర్నలిస్ట్ నేరుగా దౌత్యవేత్తలను ఉద్దేశించి 'ప్రధాని మోదీ మీడియా సమావేశాలు ఎందుకు నిర్వహించరని ప్రశ్నించారు. దీనికి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి, ప్రముఖ దౌత్యవేత్త రుద్రేంద్ర టాండన్ అత్యంత చాకచక్యంగా స్పష్టమైన సమాధానమిచ్చారు.



### విశాఖ తూర్పు నావికాదళంలో కొలువుదీరిన

## 'మహేంద్రగిరి'

విశాఖపట్నం: మారుతున్న వ్యూహాత్మక పరిస్థితులను దృష్టిలోఉంచుకొని భారత నావికాదళం అప్రమత్తంగా ఉందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ (=ఖయఅఖ్ష్ర ాఅఅస్త్రష్ర) తెలిపారు. విశాఖ తూర్పు నావికాదళంలో యుద్ధనౌక ఐఎన్ఎస్ 'మహేంద్రగిరి' కమిషనింగ్ వేడుకకు రక్షణమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యుద్ధనౌకను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

2లో



### పాక్ గ్యాంగ్‌స్టర్‌తో సంబంధాలు..

## 102 మందిపై నిఘా

పాకిస్థానీ గ్యాంగ్‌స్టర్ షాజాద్ భట్టితో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్న 102 మందిపై మహారాష్ట్ర ఉగ్రవాద నిరోధక దళం (ఊబా) దర్యాప్తు ప్రారంభించింది. అతడితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల ఆచూకీ, కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 58 బృందాలు పని చేస్తున్నాయి.

2లో

# సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ



### విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్ధన్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్‌ఎ-38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ ఆపరేషన్స్ కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్శిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.



### హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు: అశ్వినీ వైష్ణవ్



2లో

## నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలి: హరీశ్‌రావు




- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని విమర్శ.
- పోలీసు స్టేషన్లు ల్యాండ్ సెటిల్మెంట్లకు అడ్డాగా మారాయని ఆరోపణ.
- షాబాద్‌లో జరిగిన ఆరు హత్యలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని వ్యాఖ్య.

సిద్ధిపేట టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పోలీసు స్టేషన్లు కేవలం ల్యాండ్ సెటిల్మెంట్లకు అడ్డాగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. షాబాద్‌లో జరిగిన ఆరు హత్యలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన ఆరు హత్యల ఉదంతం చాలా బాధాకరమన్నారు.

# బోటు బోల్తా ఘటన..

### భారత ఎంబసీ అధికారులతో మాట్లాడిన మంత్రి లోకేశ్



అమరావతి: వియత్నాంలో పర్యాటక బోటు బోల్తా పడిన ఘటనలో ఏపీ వాసులు మృతి చెందిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వియత్నాంలోని భారత ఎంబసీ అధికారులతో మాట్లాడారు. భాధితులకు తక్షణ సాయం అందేలా చూడాలని కోరారు. ప్రమాదంలో చిక్కుకున్న తెలుగువారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు దిల్లీలోని ఏపీ భవన్ అధికారులతోనూ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వియత్నాంలోని భారత ఎంబసీతో మాట్లాడుతున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో బాధితులకు సాయం అందించాలని లోకేశ్ సూచించారు. బాధితుల సమాచారం కోసం అక్కడి ప్రభుత్వం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. ౦84 362817930, ౦84 915523714, ౦84 334520414, ౦84 913089165 నంబర్లలో సంప్రదించాలని కోరింది.

2లో

# సిలెండర్లు మీ ఉర్లోనే బుక్ చేయండి మీ ఉర్లోనే సిలెండర్ తీసుకొండి.

**-గ్యాస్ సిలిండర్ బుకింగ్ ఓటిపి నిబంధనలపై ప్రకటన.**

**-గ్యాసు వినియెగదారులుకు నిర్వాహకులు విజ్ఞప్తి.**

**కుందుర్పి జూలై 11 (జనసముద్రం న్యూస్):** గ్యాస్ సిలిండర్ ను మి ఉర్రోనే బుక్ చేయండని,మి ఉర్రోనే సిలెండర్ తీసుకొండని కుందుర్పి సహ్రస గ్యాస్ నిర్వాహకులు యస్,మంజుల వినియెగదారులుకు సూచించారు.గ్యాస్ సిలిండర్ బుకింగ్ ఓటిపి నిబంధనలు పై స్థానిక సహ్రస గ్యాస్ నిర్వాహకులు యస్,మంజుల శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ. గ్యాస్ వినియోగదారులకు విజ్ఞప్తి చేయడం ఏమనగాఏ ఊరిలో సిలిండర్ బుక్ చేసుకుంటే ఆ ఊరి లొకేషన్‌లోనే ఓటిపి వస్తుందని తెలిపారు.మండల కేంద్రమైన కుందుర్పి గ్యాస్ కార్యాలయంకు కానీ, మరొక పక్క గ్రామానికి వినియెగ దారులు వెళ్లి కానీ సిలిండర్ తీసుకోవడానికి వీలు కుదరదు అని వివరించారు. గ్యాస్ వినియోగ దారులైన మీరు సిలెండర్ బుక్ చేసుకున్న ఊరిలోనే మీ సిలిండర్ తీసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కావున వినియోగదారులు సిలిండర్ ఇవ్వండి అని గ్యాస్ కార్యాలయంకు వచ్చి కానీ, డెలివరీ బాయ్ దగ్గరకు వెళ్లికానీ ఇబ్బంది పెట్టవద్దని స్థానిక సహ్రస భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు యస్, మంజుల కోరారు. ఈ నిబంధన గ్యాస్ కంపనీ ప్రభుత్వం కొతత ఓటిపి సిస్టమ్ వల్ల మోసాలును అరికట్టడానికి సాద్యం అవుతుంది అని తెలిపారు.

# కొత్తట గ్రామదేవతలు వెంకమ్మ--ముత్యాలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం





**మొగల్తూరు జులై 11 జనసముద్రం** కొత్తట గ్రామదేవతలు శ్రీ శ్రీ శ్రీ వెంకమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించగా, భక్తులు హారతులు ఇచ్చి దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని జాతరను విజయవంతం చేశారు.జాతర సందర్భంగా సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసి జాతరను విజయవంతంగా నిర్వహించారు.

# కోటప్పకొండ లో గ్రాండ్ సక్సెస్ అయిన వెస్టీజ్ కంపెనీ బూత్ స్థాయి మీటింగ్





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 11;** ప్రముఖ మార్కెటింగ్ దిగ్గజం వెస్టీజ్ కంపెనీ రెండు రోజుల బూత్ స్థాయి కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన శనివారం నర్సరావుపేట సమీపంలోని కోటప్పకొండ లో జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన మార్కెటింగ్ ఏజెంట్ల తో సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. సుమారు పదివేల మంది ఈ బూత్ స్థాయి మీటింగ్ కు వచ్చి ఉంటారని సమాచారం. ప్రముఖ మార్కెటింగ్ దిగ్గజం ఎమ్మెస్సార్ సార్ తన విలువైన సలహాలను వారికి అందించి, మార్కెటింగ్ రంగంలో ఎలా రాణించాలో తన అద్భుతమైన ప్రసంగం ద్వారా చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అనంతరం అందరికీ భోజనాలు అందజేశారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పూజోత్సవం





**మొగల్తూరు, జూలై 11 జనసముద్రం** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గురు పూజోత్సవం శనివారం సాయంత్రం మొగల్తూరులోని శ్రీ ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజా కల్యాణండి కుమారచౌదరి, ఆకుల ఫణీంద్రనాథ్, బోనం నరసింహరారావు, కలిదిండి కుమార్ బాబు, పులపర్తి వెంకటేశ్వరరావు, తోట గంగరాజు తదితరులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ప్రాంత గో సేవ సహ సంయోజిక్ ఓలేటి నారాయణ కుమార్ అధ్యక్షత వహించారు. సుమారు 100 సంవత్సరాలుగా సమాజంలో వ్యక్తి నిర్మాణం చేస్తూ, సేవ, ధర్మం, దేశభక్తి వంటి విలువలను పెంపొందించడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు, భారతీయ సంస్కృతి పరిరక్షణ, దేశభక్తి భావనలను పెంపొందించే ఉద్దేశంతో గురు పూజోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా స్వయంసేవకులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# వియత్నాంలో ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్‌లుగా వెళ్లారు. ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని తెలుస్తోంది. ఇక మృతుల వివరాల కోసం అధికారులు హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలు కంట్రోల్ రూమ్‌లను సంప్రదించవచ్చని, ఎలాంటి సహాయానికైనా, సందేహాలకైనా తాము అందుబాటులో ఉన్నామని భారత మిషన్ తెలిపింది. మొత్తం బోటులో 75 మంది భారతీయులు ఉండగా.. ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు, తమిళనాడు వాసులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. అయితే వారి పూర్తి వివరాలు, స్వస్థలాలు, కుటుంబ సభ్యుల సమాచారం సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత రాయబార కార్యాలయం కూడా వియత్నాం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. బోటు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులా, సాంకేతిక లోపమా, లేక మరే ఇతర కారణమా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. ఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లోని బంధువులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎక్స్ లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది. ప్రమాదానికి గురైన పర్యాటకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం వియత్నాంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటుచేసింది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు 18 మంది మరణించినట్లు సమాచారం. కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ కుటుంబం కూడా ఈ విహారయాత్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కిషోర్ భార్య మరణించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కిషోర్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. స్థానిక అధికారుల సహాయక చర్యలు పూర్తిగా ముగిసిన అనంతరం ఈ వివరాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కడప జిల్లాకు చెందిన డిస్టిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ మరణించారు. కడపకు చెందిన మరో డిస్టిబ్యూటర్ నయీం ఒడ్డున ఉండటంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ట్రిప్‌లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్‌థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఈ పడవ తీరానికి 400 మీటర్ల దూరంలో ఉండగా.. సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. అటు అలల ఉధృతి కూడా తీవ్రంగా ఉండటంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది. వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగానే బోటు మునిగినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు: అశ్వినీ వైష్ణవ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు.

యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు.

# బోటు బోల్తా ఘటన..

మొదటి పేజీ తరువాయి

పడవ ప్రమాద ఘటనలో మొత్తం 15 మంది మృతి చెందగా.. 21 మంది అస్వస్థతకు గురయ్యారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ మొబైల్ కంపెనీ భారత్‌కు చెందిన డిస్ట్రిబ్యూటర్ల కుటుంబాలను వియత్నాం పర్యటనకు తీసుకెళ్లింది. మొత్తం 250 మందిని తీసుకెళ్లగా.. అందులో ఏపీకి చెందిన 35 మంది, తెలంగాణకు చెందిన 40 మంది ఉన్నారు.

**తెలంగాణలో కంట్రోల్ రూమ్**

మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. బోటు ప్రమాదానికి సంబంధించిన సమాచారం, రాష్ట్రం నుంచి వియత్నాం పర్యటనకు వెళ్లినవారి వివరాలను 9885371189, 7997959754, 9989654807, 7997959779 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ప్రటన విడుదల చేసింది.

**ఎక్స్ వేదికగా స్పందించిన లావా మొబైల్స్**

వియత్నాం ఘటనపై లావా మొబైల్స్ ఎక్స్‌లో ప్రకటన విడుదల చేసింది. భారత్, వియత్నాం ఎంబసీతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. అక్కడున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది. " బాధితులు, మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం. వాళ్లకు తగిన సాయం చేసేందుకు మా ప్రతినిధులు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నారు. వియత్నాంలోని హోచి మిన్ నగరంలో భారత రాయబార కార్యాలయం కంట్రోల్ రూం ఏర్పాటు చేసింది. 084 362817930, 084 915523714, 084 334520414 నంబర్లను సంప్రదించండి. ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు వివరాలను అందిస్తాం" అని లావా మొబైల్స్ తెలిపింది.

# పాక్ గ్యాంగ్‌స్టర్‌తో సంబంధాలు.. 102 మందిపై నిఘా

మొదటి పేజీ తరువాయి

భారత యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి షాజాద్, అతడి సహచరులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, వాట్సప్ వంటి సోషల్ మీడియా వేదికలను ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు వెల్లడించారు. డబ్బు ఆశ చూపి నిరుద్యోగ యువకులను తమ వైపు తిప్పుకొని.. భారత్‌లో ఉగ్ర నెట్‌వర్క్‌ను విస్తరించడానికి కుట్రపన్నినట్లు తెలిపారు. ఆర్మీకి చెందిన సున్నితమైన సమాచారాన్ని సేకరించడం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అక్రమ ఆయుధాల తరలింపు వంటి చర్యల్లో వీరిని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రయాణం ముందుందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్‌ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమనూ అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సహా ప్రభుత్వ ప్రతినిధులు, లేబర్ పార్టీ నాయకులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్-న్యూజిలాండ్ బంధాలకు అక్కడి అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఎన్ఆర్ఐల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.

# మోడీ నేరుగా ప్రజలతోనే కనెక్ట్ అవుతారు

మొదటి పేజీ తరువాయి

జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ స్పందిస్తూ.. ప్రధాని రాజకీయ వ్యూహాలను ఒక ప్రభుత్వ అధికారిగా తాను ప్రశ్నించలేనని చెప్తూనే, భారతీయ రాజకీయాల నేపథ్యాన్ని వివరించారు. 'ప్రధాని మోదీ పక్కా భారతీయ రాజకీయవేత్త. సాధారణంగా భారతీయ నాయకులు తమ ఓటర్లతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటానికే ఇష్టపడతారు. మధ్యవర్తులు లేదా మీడియా ద్వారా ప్రజలతో మాట్లాడటం కంటే, నేరుగా ప్రజలకే తమ సందేశాన్ని చేరవేయాలని భావిస్తారు' అని టాండన్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఈ 'డైరెక్ట్ కాంటాక్ట్' విధానంలో అద్భుతమైన నైపుణ్యం సాధించారని, అందువల్లే ఆయన భారతదేశంలో అత్యధిక కాలం పనిచేసిన ప్రధానులలో ఒకరిగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజలు ఆయన విధానాన్ని ఆదరించబట్టే వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చారని దౌత్యవేత్త స్పష్టం చేశారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల్లో ఇలాంటి ప్రశ్నలు రావడం ఇదేం మొదటిసారి కాదు. గత మేలో నార్వే రాజధాని ఓస్లో పర్యటన సందర్భంగా కూడా అక్కడి ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌తో కలిసి మోదీ సంయుక్తంగా మీడియా ముందుకు వచ్చినప్పుడు..

హెల్ లింగ్ అనే నార్వేజియన్ జర్నలిస్ట్ ప్రధాని మోదీని ఉద్దేశించి 'మీరు జర్నలిస్టుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వరు?' అని బహిరంగంగా అడిగారు. అప్పట్లో ఈ అంశం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

## విశాఖ తూర్పు నావికాదళంలో కొలువుదీరిన 'మహేంద్రగిరి'

మొదటి పేజీ తరువాయి

డ్రోన్లు, సైబర్ దాడుల రూపంలో సవాళ్లు ఎదరయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికంగా ఇంకా బలంగా ఉండేలా నూతన ఆవిష్కరణలకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రక్షణ రంగం మరింత బలోపేతం చేసే దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నాం. అత్యాధునిక, సరికొత్త యుద్ధనౌకలను నావికాదళం సమకూర్చుకుంటోంది. స్వదేశీ నైపుణ్యంతో రూపుదిద్దుకొని సేవలందించేందుకు మహేంద్రగిరి సిద్ధమైంది. శత్రు రాడార్లకు చిక్కకుండా కడలిలో దూసుకుపోవడం దీని ప్రత్యేకత. భవిష్యత్తులోనూ మరిన్ని ఆవిష్కరణలు రాబోతున్నాయి" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# పవన్ త్వరగా కోలుకోవాలని కొబ్బరికాయలు కొట్టిన ఎమ్మెల్యే

తిరుపతి: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తిరుపతిలోని అలిపిరి గరుడ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్‌కు శస్త్ర చికిత్స విజయవంతం అయిందన్నారు. దేశం, రాష్ట్రం బాగుండాలని కోరుకునే గొప్ప నాయకుడు పవన్ కల్యాణ్ అని కొనియాడారు. శస్త్ర చికిత్స తర్వాత పవన్ త్వరగా కోలుకావాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి



ఆడపిల్లల తల్లిదండ్రులను ఈ ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. అత్యాచార నిందితుడిని అరెస్టు చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని, అతడికి బెయిల్ రావటానికి పోలీసులు, ప్రభుత్వం సహకరించిందని ఆరోపించారు.

బెయిల్‌పై వచ్చి ఆరుగురిని హత్య చేయటం దారుణమన్నారు. నిందితుడి నుంచి తమకు ప్రాణహాని ఉందని బాధిత కుటుంబసభ్యులు చెప్పినా పట్టించుకోకపోవటంతోనే ఈ ఘటన జరిగిందన్నారు. నిందితుడిని అరెస్టు చేయటంలో కూడా పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. హత్య జరిగిన సంఘటనాస్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించకపోవటం దారుణమన్నారు. పోక్సో నిందితుడికి సహకారం అందిస్తారా? పరామర్శకు వెళ్లిన మాజీమంత్రులు సబితా ఇందారెడ్డి, సత్యవతి రాథోడ్, పద్మాదేవేంద్రరెడ్డిలను అరెస్టు చేస్తారా.. ఆరు హత్యలు జరిగితే బాధితులను పరామర్శించరా... అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సమావేశంలో భారాస సీనియర్ నాయకులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కోల రమేశ్ గౌడ్ పాల్గొన్నారు.

# భూముల రీసర్వేను పారదర్శకంగా నిర్వహించాలి,

**•రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11, 2026: తెలంగాణ**





రాష్ట్రంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర మంత్రి, హైదారాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఎం.డి. వి.పి. గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూముల సర్వే, రీసర్వే కార్యక్రమం అమలు, పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణ, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ మ్యాపులు అందుబాటులో లేని గ్రామాలకు శాశ్వత భూ రికార్డుల రూపకల్పన లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, జి.పి.ఎస్. ఆధారిత సర్వే పరికరాలు, డిజిటల్ మ్యాపింగ్ విధానాలను వినియోగిస్తూ రీసర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని, అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామస్థులకు సర్వేపై పూర్తి అవగాహన కల్పించి, వారి అభ్యంతరాలు, సందేహాలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే పూర్తయిన అనంతరం రాష్ట్రంలో భూ రికార్డులు మరింత ఖచ్చితత్వంతో సిద్ధమవడంతో భూ వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతిలో భూ రీ-సర్వే కొరకు శిక్షణ పొందిన 5 వేల 700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాలలో చేపట్టిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు పరిష్కరించి, అర్హులైన వారికి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భూముల రీ సర్వే, భూభారతి, సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్--2026ను పారదర్శకంగా నిర్వహించాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11, 2026:**





ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, ఈనెల 24వ తేదీ వరకు పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, సూపర్వైజర్లు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని, ఓటరు జాబితాలో నమోదు చేసే దిశగా ఇంటింటా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామంలోని 4 వార్డులను సందర్శించి ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు చేయాలని, ఫారాల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలలో మరింత విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.


మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను మండల విద్యాధికారితో కలిసి సందర్శించి రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యాభ్యాసం, వసతి, భోజనం, త్రాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత, మెనూ అమలు తీరును పరిశీలించారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం, పాఠశాల ఆవరణను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలు పెంపొందేలా నాణ్యమైన బోధన అందించాలని, గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించి విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.

అనంతరం బెల్లంపల్లి మండలం రవీంద్ర నగర్, బూదఖుర్ద్ గ్రామపంచాయతీలలోని కాశిరెడ్డిపల్లి లలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 24వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టంగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా సృష్టి సారించాలని తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలురు, బాలికల పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యార్థుల హాజరు, పరిసరాలు, భోజనశాల, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులలో అభ్యసన నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా బోధన చేయాలని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గం లో ఓటర్ల సమగ్ర సర్వే ప్రక్రియలోపాల్గొన్న పిఓ రాహుల్.

**జనసముద్రం న్యూస్ జూలై 11 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**





తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు (దీూా) పంపిణీ చేసే 'ఎన్యూమరేషన్ పత్రాన్ని' పూర్తిగా నింపి సమర్పిస్తేనే రాబోయే డ్రాఫ్ట్ (ప్రాథమిక) ఓటర్ల జాబితాలో పేరు కొనసాగుతుందని పినపాక -110 (ఎస్టి) నియోజకవర్గం ఈఆర్ఓ మరియు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత ఓటర్లకు సూచించారు.

శనివారం నాడు పినపాక అసెంబ్లీ నియోజకవర్గం లోని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ల వార్డులలో విస్తృతంగా పర్యటించి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో సంబంధిత ఓటర్లు నమోదు ఏవిధంగా చేసుకోవాలో వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ల ఇంటింటికి తిరిగి పలు సలహాలు, సూచనలు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ఓటర్లను గుర్తించి, బోగస్ ఓట్లను తొలగించేందుకు దాదాపు 24 ఏళ్ల తర్వాత అనగా 2002లో సమగ్ర సర్వే ప్రక్రియ జరిగిందని, ఇప్పుడు జరుగుతున్న ఈ భారీ కసరత్తులో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల జూలై 31న విడుదలయ్యే డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువులోగా 'ఫామ్-6' ద్వారా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. సంబంధిత బిఎల్వోలు వారి పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తున్నందున ఓటర్లు తప్పనిసరిగా పూర్తి వివరాలు బిఎల్వోలకు తెలియజేసి ఎన్యుమరేషన్ ఫారాలు పూరించి వారికి అందజేయాలని, బిఎల్వోలకు అందించిన తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని మీ ఇంటిలోని అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు తప్పనిసరిగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు ఎలక్షన్ డ్యూటీ అనూష డిటి రామారావు ఆర్ ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ మాట.. ఆర్టీసీకి నేరుగా వినిపించండి.

**•రాణిగంజ్ డిపోలో సోమవారం 'డయల్ యువర్ డి.ఎం' కార్యక్రమం**

**సికింద్రాబాద్, 11 జులై (జనసముద్రం న్యూస్):**



ప్రయాణికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ రాణిగంజ్ డిపో 'డయల్ యువర్ డి.ఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం జులై 13 (సోమవారం) ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు జరగనున్నట్లు డిపో మేనేజర్ రవీందర్ తెలిపారు. రాణిగంజ్ డిపో పరిధిలోని బస్సు సర్వీసులు, కొత్త రూట్ల అవసరం, నిలిచిపోయిన సర్వీసుల పునరుద్ధరణ, ప్రయాణికులకు అందించే సౌకర్యాల మెరుగుదల, పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం ప్రత్యేక బస్సుల బుకింగ్ వంటి అంశాలపై ప్రజలు తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులు తెలియజేయాలని కోరారు.

ప్రజల అభిప్రాయాల ఆధారంగా సేవలను మరింత మెరుగుపర్చే దిశగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఆసక్తి గల ప్రయాణికులు 9959226147 నంబర్‌కు ఫోన్ చేసి తమ సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# వల్లభపూర్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహణ

**ఎల్కతుర్తి, జూలై 11(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ జనాభా 1987 జూలై 11న 500 కోట్లకు చేరుకున్న సందర్భంగా ఐక్యరాజ్య సమితి 1989 నుంచి ప్రతి ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. వేగంగా పెరుగుతున్న జనాభా కారణంగా సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, పర్యావరణ రంగాల్లో పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, ఆహారం, నివాసం వంటి మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రభుత్వాలు, సమాజం ముందున్న ప్రధాన బాధ్యత అని అన్నారు. కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత, బాలికల విద్య, ఆరోగ్యకరమైన జీవన విధానం, బాధ్యతాయుతమైన కుటుంబ ప్రణాళిక ద్వారా సమతుల్య జనాభా వృద్ధిని సాధించవచ్చని వివరించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి, సమాజ శ్రేయస్సు కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, వెంకట సుహాసిని, పద్మలత, రమాదేవి, శోభారాణి, కల్యాణి, ప్రేమ్ ప్రసాద్ రావు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్ ఓటు మ్యాపింగ్ ను పరివెక్షిస్తున్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 12**



కూకట్పల్లి శంషిగూడ డివిజన్ పరిధిలోని శాతవాహన నగర్ కాలనీలో జరుగుతున్న సర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు స్థానిక నాయకులతో కలిసి పరివేక్షించడం జరిగింది.

ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు, బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, కాలనీ ప్రెసిడెంట్ పి.రత్న ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎమ్.బాబురావు, ప్రధాన కార్యదర్శి ఎమ్.యాదిరెడ్డి, కె.వెంకటరావు, ఎస్.రామనాథము, కె.రామకోటేశ్వర రావు, ఎస్. హనుమంత రాజు, వి.రామ మోహన్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో ఆధునిక వైద్య సేవలకు శ్రీకారం

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



విహా' మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన 'విహా' మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై పోస్టాఫీస్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిని తలకొండపల్లి మండలానికి చెందిన ప్రముఖ శిశు వైద్య నిపుణులు డా. వెంకటేష్. దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి రిబ్బన్ కత్తిరించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం ఓపీ, ఇన్‌పేషెంట్ వార్డులు, అత్యవసర చికిత్స విభాగం, ల్యాబ్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ వైద్య సేవలకు తోడుగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా నాణ్యమైన చికిత్సను అందుబాటు ధరల్లో అందించి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని సూచించారు. 'విహా'

ఆసుపత్రి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో

డీసీసీ కార్యదర్శి మానయ్య. కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి. ఏఎంసి డైరెక్టర్ శ్రీశైలం. కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ .మాజీ ఎంపీపీ అనిత విజయ్. మాజీ మండల్ ప్రెసిడెంట్ జగన్.ఒగ్గు మహేష్. ఎంగలి ప్రసాద్. కృష్ణ నాయక్.ఖాదర్ ఎన్ఎస్ఐ. ఫరీద్.అలీమ్. మహేష్ . గౌస్ కుమార్.

నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**జన సముద్రం న్యూస్, సిద్దిపేట జూలై 11: ( కోహెడ ప్రసాదరావు)**




సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.

పలువురు మహిళలకు జనాభా నియంత్రణపై అవగాహన కల్పించడం జరిగింది, అలాగే ఈ మేరకు కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ పోయెట్రీ లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు మాట్లాడుతూ, ప్రపంచ జనాభా పెరుగుదలకు గల కారణాలు వైద్యరంగంలో పురోగతి వల్ల మరణల రేటు తగ్గడం, శిశు మరణాల పట్ల అవగాహన లోపించడం ,కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన లోపించడం ,బాల్య వివాహాలు, మరియు నిరుద్యోగ సమస్య, పర్యావరణ కాలుష్యం విద్య ,వైద్యంపై అధిక భారం పడుతుందని ,అధిక జనాభా కారణంగా , ఆహారం తాగునీటి సమస్య ఏర్పడుతుందని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు లయన్ కందారపు ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి తూటి చంద్రారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ పోయెట్రీ లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం , రమేష్, సంపత్, షేర్ అలీ నగర్ కి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం వెంకటేశం

**జనసముద్రం న్యూస్, సిద్దిపేట జూలై 11:( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన ఖమ్మం వెంకటేశమును బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు శనివారం ఉత్తర్వులను జారీ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంతో పాటు కోహెడ మండలంలో పార్టీని పటిష్టపరిచి ప్రస్తుతం పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు గా ఎన్నిక కావడానికి తోడ్పాటు అందించి విశేష కృషి చేసిన ఈయనకు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టడం వల్ల హర్షం వ్యక్తం అవుతుంది. తన నియామకం పట్ల సంతోషం కనబరుస్తూ సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ నాయకుడు, అనునిత్యం,ప్రోత్సహిస్తు ప్రజాక్షేత్రంలో ముందుకు నడిపిస్తున్న తన ప్రాణ సమానులైన హిందూ సామ్రాట్, స్ఫూర్తి ప్రదాత కేంద్రమంత్రి బండి సంజయ్

ఆశీస్సులతో ఆయన పుట్టినరోజు సందర్భంగా



సిద్దిపేట జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోహెడ మండల కేంద్రానికి చెందిన తనను నియమించినందుకు ఖమ్మం వేంకటేశం హర్షం కనబరుస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు , సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కు మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు కు, సిద్దిపేట జిల్లా నాయకులకు , కరీంనగర్ పార్లమెంట్ ,హుస్నాబాద్ అసెంబ్లీ పార్టీ నాయకత్వానికి అసెంబ్లీలోని రాష్ట్ర నాయకులు, మండల పార్టీ అధ్యక్షులకు తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి ముఖ్యంగా తాను ఇంత ఎత్తుకు ఎదిగేలా తనతో కలిసి కష్టపడి పనిచేసి వెన్నుదన్నుగా ఉన్న నా ప్రాణ సమానులైన పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీ నాయకత్వం తమ నాయకుడు కేంద్రమంత్రి బండి సంజయ్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంతో పాటుగా జిల్లాలో పార్టీ ఎదుగుదలకు జిల్లా అధ్యక్షుడి తో కలిసి నిరంతరం పనిచేసి బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.కష్టపడే కార్యకర్తకు అధిష్టానం గుర్తిస్తుంది అనడానికి తనకు జిల్లాస్థాయి పదవి ఇవ్వడమే నిదర్శనం అని ఖమ్మం వేంకటేశం తెలియజేశారు.

# ఓటర్ రిజిస్ట్రేషన్ మ్యాపింగ్ కార్యక్రమంలో పిట్టల నాగరాజు పాల్గొన్నారు



**మల్కాజిగిరి, జూలై 11 జనసముద్రం న్యూస్**

వినాయక్ నగర్ 185 డివిజన్‌లో నిర్వహించిన ఓటర్ రిజిస్ట్రేషన్ మ్యాపింగ్ కార్యక్రమంలో స్థానిక నాయకుడు పిట్టల నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, అలాగే ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు.వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో ఓటరు నమోదు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు నివాసితులు పాల్గొన్నారు.ప్రజలందరూ తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకుని, అవసరమైన మార్పులు లేదా కొత్త నమోదు కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పిట్టల నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా బండి సంజయ్ బర్త్ డే వేడుకలు

- రాష్ట్రపతి, ప్రధాని, సీఎంసహా పలువురు మంత్రుల శుభాకాంక్షలు
- రాష్ట్రవ్యాప్తంగా విస్త్రతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీజేపీ కార్యకర్తలు
- ఆలయాల్లో పూజలు, రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ కార్యక్రమాలు

**జన సముద్రం న్యూస్ సిద్దిపేట జూలై 11: (కోహెడ ప్రసాదరావు)**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాక్రిష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులుసహా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, వివిధ రాష్ట్రాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. “ప్రభుత్వంలో నా సహచరుడిగా, అలుపెరుగని కృషి, అపారమైన శక్తి, దృఢ సంకల్పంతో నవ భారత నిర్మాణం కోసం మీరు నిరంతరం శ్రమిస్తున్నారు. ఈరోజు మీ పుట్టిన రోజు సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటున్నా.”అని పేర్కొంటూ బండి సంజయ్ కు లేఖ



పంపారు. “జన్మదినం అనేది జీవితం మనకు ప్రసాదించిన అమూల్యమైన అవకాశాల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేసే ప్రత్యేక సందర్భం. కుటుంబం, సమాజం, దేశం పట్ల మన బాధ్యతలను మరింత నూతనోత్సాహంతో నిర్వర్తించేందుకు మనల్ని మనం పునరంకితం చేసుకోవడానికి ఇది స్ఫూర్తినిస్తుంది”అని ఆ లేఖలో పేర్కొన్నారు. “దేశ అభివృద్ధి, శ్రేయస్సు కోసం మీరు చూపుతున్న అంకితభావం, నిబద్ధత ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. మీ జీవితం సంతోషం, శాంతి, సౌభాగ్యాలతో నిండాలని కోరుకుంటున్నాను. మీ జన్మదిన సందర్భంగా మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు.” అని తెలిపారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం బండి సంజయ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర, బీహార్ ముఖ్యమంత్రులు ఎ.రేవంత్ రెడ్డి, దేవేంద్ర ఫడ్నవీస్, సామ్రాట్ చౌదరి సైతం బండి సంజయ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, జైశంకర్, శివరాజ్ సింగ్ చౌహాన్, జి.కిషన్ రెడ్డి, శ్రీపాద్ వై నాయక్, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రమోద్ సావంత్, మోహన్ యాదవ్, బీజేపీ తెలంగాణ ఇంఛార్జీలు సునీల్ బన్సల్, అభయ్ పాటిల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ దంపతులు తదితరులు బండి సంజయ్ కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. బండి సంజయ్ బర్త్ డేను పురస్కరించుకుని తెలంగాణవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యజ్ఞాలు, యాగాలు చేశారు. వేములవాడ రాజన్న సన్నిధిలో ప్రత్యేకంగా కోడె మొక్కు చెల్లించారు. మరోవైపు పుట్టిన రోజును పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ తమిళనాడులోని తుత్తుకూడు జిల్లా తిరుచందూర్ లో ప్రసిద్ధి చెందిన మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కేరళలోని పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గం లోని హుస్నాబాద్ కోహెడ చిగురుమామిడి తదితర మండలాల్లో కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కోహెడలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు జాలిగాం రమేష్ ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళశ్రీనివాస్, మాజీ సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి, మేకల రజనీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ద్వారానే ఇసుకను పొందాలి:-డిండి ఎస్సై బాలకృష్ణ

**-అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్లు,1టిప్పర్ పట్టివేత**






**జనసముద్రం న్యూస్ జూలై 11: డిండి:-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల ప్రజలు ఆన్లైన్ ద్వారానే ఇసుకను పొందాలని డిండి ఎస్ఐ బాలకృష్ణ సూచించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన “మన ఇసుక వాహనం”యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకొని ప్రజలు తక్కువ ధరకే ఇసుకను పొందాలని ఎస్ఐ తెలిపారు.మండలంలోని గోనబోయినపల్లి గ్రామం నుండి రాత్రి పూట అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను,కందుకూరు వాగు నుండి చెక్ డ్యాం పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న టిప్పర్ ను శనివారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బాలకృష్ణ హెచ్చరించారు.

# ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11, 2026:**



కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర అబ్కారీ మద్య నిషేధ, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, అబ్కారీ మద్యనిషేధ శాఖ పర్యవేక్షకులు చాణక్య, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# వెదజల్లుతున్న దుర్వాసన, పట్టించుకోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి ఉంది, ముఖ్యంగా కూరగాయల వ్యర్థాలను రోడ్డుపైనే పెద్ద ఎత్తున పారబోయడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతుంది, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి ఆ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని, ప్రజలు నిరంతరం ఆ ప్రాంతంలో తమకు కావలసిన సరుకుల గురించి వెళ్తుంటారని, కాబట్టి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి అక్కడ చెత్త వేయకుండా చూడవలసిన బాధ్యత ఉందని ప్రజలు కోరుచున్నారు

# వీరమ్మ కాలనీలోలి ఆయుర్వేద ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**( జన సముద్రం) (నాయక్ )( రాజుపాలెం )**

మండలం కొండమోడు వీరమ్మ కాలనీలో పైఅధికారులు శ్రీగోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ శాఖ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికార ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కోట నెమలిపురి నందు ఆయుర్వేద ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలను మండలంలోని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ కోరుచున్నారు సీజన్ మారుతుంది కాబట్టి సీజన్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించవలనని మరియు ఆహార పదార్థాలు వేడివేడిగా ఉన్నాయి తీసుకొని బయట లభించే రోడ్డుపైన లభించే తినుబండారాలు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని తెలియపరిచారు మురికి కాలువల శుభ్రంగా ఉంచుకోవాలని



లేనిచో దోమల అభివృద్ధి చెంది దోమ కాటు వలన అనేక రకాల జ్వరాలు ఫైలేరియా మలేరియా డెంగ్యూ చికెన్ గనియ మొదలగు వ్యాధులు వస్తాయని తెలియపరచి వాటి నివారణ గురించి తెలియపరిచినారు తదుపరి అక్కడి వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ వైద్య శిబిరంలో 45 మందికి సేవలు అందించినట్టు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియపరిచారు ప్రాణయామము ధ్యానము యోగా చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు గురువయ్య సుబ్బారావు లక్ష్మమ్మ పెద్దబ్బాయి సుగుణమ్మ సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యం -- గంగాధర్ రీమల



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 11**

రానున్న సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంగాధర్ రీమల పిలుపునిచ్చారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు, మాజీ మరియు ప్రస్తుత ప్రజాప్రతినిధులు, వివిధ నామినేటెడ్ పదవులు చేపట్టిన వారు, పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పించినా వారి విజయమే లక్ష్యంగా అందరూ కలిసి శ్రమించాలని సూచించారు.పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తుంచుకోవాలని, ఎన్నికల సమయంలో కొత్తగా చేరే కొందరు వ్యక్తులు వర్గాలుగా చీల్చే ప్రయత్నాలు చేసే అవకాశం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే వారిని గుర్తించి, తప్పుడు ప్రచారాలను నమ్మకుండా పార్టీ కార్యక్రమాలను గమనిస్తూ ఐక్యతను కాపాడాలని సూచించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసే పార్టీ అని పేర్కొన్న ఆయన, గెలుపు--ఓటములను సమష్టిగా స్వీకరిస్తూ కుల, మతాలకు అతీతంగా ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు గంగాధర్ రీమల పిలుపునిచ్చారు.

# దివ్య క్షేత్రం భద్రాద్రి రామాలయం ఆస్థాన హరిదాసుగారి మృతి పట్లసంతాపంతెలిపినపురోహిత సంఘం.

**జన సముద్రం న్యూస్ జూలై 11బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్భద్రాచలం.**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆస్థాన హరిదాసు,జ్యోతిష్య పండితులుఅందరి తో స్నేహ భావంగా ఉండే శ్రీఉప్పులూరి ప్రకాష్ రావు ఆకస్మిక మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నట్లు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ తెలిపారు నిరంతరం ప్రతి నిత్యం శ్రీరాముని సేవలో పాల్గొనే హరిదాసు గారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని పౌరోహితులు భద్రాచలం మోక్ష రాముని ప్రార్థించారు. హరిదాసు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు పురోహితులు తెలిపారు.

# పుష్కరాల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్

- నరసాపురం మున్సిపాలిటీకి రూ 64.50 కోట్ల నిధులు
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**నరసాపురం జూలై 11**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో శనివారం (11.07.2026) రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, పట్టణ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, పుష్కరాల ప్రధాన ఘాట్లు నరసాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందున భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని మంత్రి కోరారు. దీనిపై స్పందించిన మంత్రి పొంగూరు నారాయణ, పుష్కరాల పనుల



కోసం ఇప్పటికే రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అర్బన్ చాలెంజ్ ఫండ్ ద్వారా రూ.34.50 కోట్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. ఈ నిధులతో నరసాపురం పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, పార్కులు, రహదారులు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనంగా బి పి ఎస్ మరియు హెచ్ఎంఏ ద్వారా మరో రూ.15 కోట్లు మున్సిపల్ అభివృద్ధికి కేటాయించనున్నట్లు తెలిపారు. పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రతిపాదించిన ఎస్‌టీపీ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను త్వరితగతిన పూర్తి చేస్తే, ఆ నిర్మాణానికి మరో రూ.22 కోట్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. విడుదల చేస్తున్న నిధులకు సంబంధించిన డీపీఆర్‌లు, అంచనాలు 15 రోజుల్లోగా



ప్రభుత్వానికి పంపించాలని మున్సిపల్ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతిపాదనలు అందిన వెంటనే నిధుల మంజూరుకు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, నరసాపురం మున్సిపాలిటీ అభివృద్ధి మరియు పుష్కరాల ఏర్పాట్ల కోసం దాదాపు రూ.64.50 కోట్ల నిధులు కేటాయించడం పట్టణ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, మున్సిపల్ రీజినల్ డైరెక్టర్, రాజమహేంద్రవరం, మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద్‌బాగ్‌లో డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తక్షణ స్పందన

**మల్కాజిగిరి, జూలై 11 (జనసముద్రం న్యూస్):**

ఆనంద్‌బాగ్ అసోసియేషన్ సభ్యుల ప్రతినిధులు ఈరోజు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారిని, మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ వారితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, ఆనంద్‌బాగ్ అష్టభుజ ఆలయం పరిసర ప్రాంతంలో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంటనే స్పందించి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) జనరల్ మేనేజర్ సునీల్ , మేనేజర్ సిరాజుద్దీన్ తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు వెంటనే వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను క్షేత్రస్థాయికి పంపించి, సమస్యను పరిశీలించి పనులకు అవసరమైన అంచనాలను సిద్ధం చేసి పరిపాలనా అనుమతుల కోసం



పంపే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్‌బాగ్ అసోసియేషన్ సభ్యులు రామలింగేశ్ రావు, కార్యదర్శి సురేష్, వాణి, ఆనంద్, సోమేశ్వర్ రావు, శ్రీధర్ తదితరులు ప్రజా సమస్యపై వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి, సహకరించిన మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం-మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 11**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత, ఆరోగ్యకరమైన కుటుంబ వ్యవస్థ, బాధ్యతాయుతమైన నిర్ణయాలు, సమతుల్య జనాభా పెరుగుదలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అలాగే



2026 ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్ అయిన "న్యాయమైన, ఆశాజనకమైన ప్రపంచంలో యువత తమకు కావలసిన కుటుంబాలను నిర్మించుకునేలా సాధికారత కల్పించడం" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా ప్రభావం సహజ వనరులు, ఉపాధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాలపై పడుతుందని, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీ నిర్వహించి విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు, డాక్టర్ జి. మేరీ పుష్ప, బి. శేఖర్, జె. భువనేశ్వరి దేవి, ఎల్. రమణమ్మ, ఎన్. సీతా మహాలక్ష్మి తదితరులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పూర్వపు పద్ధతిలోనే గ్రామస్తులకు దర్శన భాగ్యం కల్పించండి.

- ద్వారకా తిరుమల ఈవోకు గ్రామస్తుల వినతి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయంలో గ్రామస్తులకు పూర్వపు పద్ధతిలో పడమర, దక్షిణ గోపురాల ద్వారా దర్శన భాగ్యం కల్పించాలని కోరుతూ ఆలయ ఈవోకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, స్వామివారి ఆలయ అభివృద్ధిలో, ఉత్సవాల నిర్వహణలో, పరిశుభ్రత పనుల్లో మరియు భక్తులకు సేవలు అందించడంలో గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని గుర్తు చేశారు. ఆలయ గౌరవ ప్రతిష్టలను కాపాడటంలో తాము భాగస్వాములుగా ఉంటున్నామని, అయితే ప్రస్తుతం అమలులో ఉన్న దర్శన విధానాల వల్ల గ్రామస్తులు క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆధ్యాత్మిక అవసరాలను గుర్తించి, గతంలో మాదిరిగానే పడమర, దక్షిణ గోపురాల ద్వారా దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు ఈవోను కోరారు. క్షేత్ర అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం ఎప్పటికీ ఉంటుందని, అధికారులు సానుకూలంగా స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



# కాకరపాడులో రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 11**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కాకరపాడు గ్రామంలోని జాతీయ రహదారి--516 సెంటర్‌లో కొయ్యూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనువాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్లు నడిపేవారు సీటుబెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరి అని తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. "రోడ్డు భద్రతా నియమాలు పాటించి మీ ప్రాణాలను కాపాడుకోండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు."సురక్షిత ప్రయాణం -- సంతోషకరమైన జీవితం" అనే నినాదంతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బ్యానర్ల ద్వారా రోడ్డు ప్రమాదాల కారణాలు, వాటి వల్ల కలిగే ప్రాణ, ఆస్తి నష్టాలను వివరించి జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, వాహనదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# నేడు లక్కీ రెడ్డి పల్లె మండలానికి మంత్రి మండిపల్లి రాక

**అక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ జూలై 11**



లక్కిరెడ్డి పల్లి మండలంలోని పాలెం గొల్లపల్లి కి చెందిన టిడిపి కార్యకర్త బొగ్గినేని మల్లికార్జున గంగమ్మకు మొక్కుబడిగా బోనాలు పడుతున్న సందర్భంగా.. ఆదివారం న మధ్యాహ్నం12:00 గంటలకు పాలెం గొల్లపల్లికి విచ్చేసి విందు కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొంటారని లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తెలియజేశారు
లక్కిరెడ్డిపల్లి మండలం లోని అన్ని గ్రామాల నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు విందు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మదన్ మోహన్ పిలుపునిచ్చారు

# మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 11**





లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా రామాపురం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.
ఫేస్‌బుక్, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల్లో గడికోట మోహన్ రెడ్డి చిత్రాలతో ప్రత్యేక పోస్టర్లు, శుభాకాంక్షల సందేశాలు పంచుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ గడికోట మోహన్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని అనేక గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సోషల్ మీడియా పోస్టుల ద్వారా తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# లంబసింగి సచివాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వి. ప్రసాద్

**జిల్లా ఇంచార్జి ,జన సముద్రం, తేది జూలై 11:**

అల్లూరి జిల్లాచింతపల్లి మండలం, లంబసింగి: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం లంబసింగి పంచాయతీ పరిధిలోని లంబసింగి సచివాలయాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ శ్రీ ఎం.వి.వి. ప్రసాద్ సందర్శించారు.
ఈ సందర్భంగా ఓటర్లకు అందజేసిన వివరాల నమోదు పత్రాలను పూర్తి చేసి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు తిరిగి సమర్పించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ధృవీకరించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అమలు కావాలని సూచించారు.
అలాగే ఓటర్లందరూ తమ వివరాల నమోదు పత్రాలను



సకాలంలో పూర్తి చేసి బూత్ స్థాయి అధికారులకు అందజేసి ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు బేరా సత్యనారాయణ, మాజీ మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు పొత్తు రామ్మూర్తి, పార్టీ నాయకులు బోనంగి సోమలింగపాడల్, బోనం మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న వడ్త్య రమేష్







**జనసముద్రం న్యూస్ జూలై 11: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని శనివారం బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వర్త్య రమేష్ నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వద్యా రమేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి జయంత్, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, అలుగు బెల్లి సత్తి రెడ్డి,ఎండీ భాష,లోకసాని సాయి, శ్రీను, సైదులు,దాసు,వెంకటయ్య, శ్రీను,లక్ష్మయ,నరసింహ, శ్రీను,సైదులు,పెద్ద తండా మాజీ సర్పంచ్ కాట్రావత్ వెంకటేష్, బాలాజీ నాయక్,ఉప సర్పంచ్ విజయ్ తదితరులు పాల్గొనారు.

# కె. గోకవరం డా. నరేంద్ర మందలపు (వీణూ) విగ్రహావిష్కరణ కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ జులై 11**

ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య , దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ , ఏలూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు విక్రమ్ కిషోర్ కలిసి స్వర్గీయ డా. నరేంద్ర మందలపు (వీణూ) విగ్రహాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ, డా. నరేంద్ర వైద్యుడిగా అందించిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల ఆరోగ్యానికి ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. వైద్యుడిగా మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ నాయకుడిగా కూడా కె. గోకవరం గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన అకాల మరణం ఎంతో బాధాకరమని, వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గం నలుమూలల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని స్వర్గీయ డా. నరేంద్ర ఘనంగా నివాళులర్పించారు.

# కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వైకాపా వ్యవహరిస్తోంది: వంశీకృష్ణ

విశాఖ: రాష్ట్రంలో కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వైకాపా వ్యవహరిస్తోందని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆరోపించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజాప్రయోజనాలు, సనాతన ధర్మ పరిరక్షణ పట్ల ఒకే విధానంతో ముందుకు సాగుతుందని అన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన ఘటన వెనుక




వైకాపా కుట్ర ఉందని తమ పార్టీ భావిస్తోందని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా వైకాపా వైఖరి ప్రజలకు స్పష్టమైందని వ్యాఖ్యానించారు.
వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, 'ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది, రాముడే విజయం సాధిస్తాడు' అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. కొందరు వ్యక్తులు చేసిన వ్యాఖ్యల వెనుక వైకాపా ప్రోత్సాహం ఉందని ఆరోపించారు. మాజీ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు వైకాపా నేతలతో కలవడం వెనుక కారణాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో పోలీసు వ్యవస్థను ఇబ్బందులకు గురిచేసిన వారితో ఇప్పుడు కలిసి కనిపించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని అన్నారు.
సీపీఐ నేత నారాయణ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనవసర వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. అలాగే నటుడు ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయన విషయంలో తెలుగు చిత్ర పరిశ్రమ తగిన నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. సనాతన ధర్మం, హిందుత్వంపై జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న కుట్రలపై సమగ్ర విచారణ జరపాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ ఘటనల వెనుక వైకాపా పాత్ర ఉందని ఆరోపించారు.
రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ఇలాంటి రాజకీయాలకు తగిన సమయంలో తగిన సమాధానం ఇస్తారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని పేర్కొంటూ 'మీ మాటలకు భయపడే స్థాయి పవన్ కల్యాణ్‌ది కాదన్నారు. విశాఖ నగరంలోని కాలుష్య సమస్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కార చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు.

# పవన్ కల్యాణ్‌కు మూడున్నర గంటలపాటు శస్త్రచికిత్స..



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శనివారం ముంబయిలో శస్త్రచికిత్స జరిగింది. ఇటీవల వైద్యపరీక్షలు చేయించుకున్నప్పుడు ఆయన రెండు భుజాలకు రొటేటర్ కఫ్ గాయాలు ఉన్నాయని.. కండరాలు పూర్తిగా చిట్లడంతో శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. రెండు భుజాలకూ ఒకేసారి శస్త్రచికిత్స చేస్తే నొప్పి తీవ్రత ఎక్కువగా ఉంటుందని.. ప్రస్తుతానికి కుడి భుజానికి చేశారు. దీనికి మూడున్నర గంటల సమయం పట్టిందని.. రెండు నెలల వ్యవధిలో మరో సర్జరీ చేయాల్సి ఉంటుందన్నారు పవన్ త్వరగా కోలుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.'గబ్బర్ సింగ్' సినిమా షూటింగ్ సమయంలో పవన్‌కు దెబ్బలు తగిలాయి. 2019లో రాయలసీమ జిల్లా పర్యటనలోనూ, వారాహి యాత్ర సమయంలోనూ ఆయనకు గాయాలు అయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో పవన్ ముక్కుకి శస్త్ర చికిత్స చేసే సందర్భంలో పలు వైద్య పరీక్షలు నిర్వహించగా.. రొటేటర్ కఫ్ గాయాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పవన్‌కు శస్త్రచికిత్స విజయవంతం అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని నిర్మాత బండ్ల గణేశ్ పోస్ట్ పెట్టారు. ఆయన తర్వగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# విజయానందం... భావోద్వేగభరితం


అఖిల్, నాగార్జున

తనయుడు అఖిల్ అక్కినేని విజయం కోసం ఎదురు చూసిన అగ్ర కథానాయకుడు నాగార్జున కల నెరవేరింది. శుక్రవారమే విడుదలైన 'లెనిన్' సినిమా ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది. ముఖ్యంగా ఇందులో కథానాయకుడిగా నటించిన అఖిల్ నటనకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్న విజయం దరి చేరడంతో అక్కినేని కుటుంబం, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. చిత్రబృందంతో కలిసి నాగార్జున శుక్రవారం అన్నపూర్ణ స్టూడియోలో సంతోషాన్ని పంచుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగానే తండ్రి నాగార్జున పాదాలకు నమస్కరించిన కథానాయకుడు అఖిల్... ఆ తర్వాత ఆయన్ను హత్తుకుని భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. నాగార్జున కూడా భావోద్వేగానికి గురయ్యారు.

# ఎప్పటికైనా అవే శాశ్వతం

'ఉస్తాద్ భగత్ సింగ్'తో ఈ ఏడాది ప్రారంభంలోనే తెరపై మెరిసి ప్రేక్షకుల్ని అలరించింది రాశీ ఖన్నా. ఈ భామ ఖాతాలో అక్షయ్ కుమార్‌తో నటిస్తున్న ఓ సినిమా కూడా ఉన్న సంగతి తెలిసిందే. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రాన్ని అనీజ్ బాజ్మీ తెరకెక్కిస్తున్నారు. విద్యా బాలన్ కీలక పాత్ర పోషిస్తుంది. తాజాగా రాశి.. ఇందులో తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాలో పంచుకుంటూ తన అనుభవాల్ని పంచుకుందామె. "ప్రతి షెడ్యూల్ మనకు ఏదో ఒక విషయాన్ని నేర్పుతుందని ఎప్పుడూ నమ్ముతా. షూటింగ్ మధ్యలో అనారోగ్యం బారిన పడటం ఏ మాత్రం మంచిది కాదు. నిజానికి కొన్ని సందర్భాల్లో నేను శారీరకంగా కష్టపడాల్సి వచ్చేది. కానీ అప్పుడు కుటుంబ సభ్యుల నుంచి వచ్చే ఫోన్ కాల్, యూనిట్‌లోని వారందరూ 'క్షేమంగానే ఉన్నారా?' అని అడిగే ఆప్యాయత.. ఇవన్నీ ఆరోజు భారాన్ని ఒక్కసారిగా తగ్గించేవి. ఈ సినిమా చిత్రీకరణ పూర్తవడం గురించి ఆలోచించినప్పుడు.. నాకు అలసట కాదు కృతజ్ఞతభావమే గుర్తొస్తుంది. ఇవన్నీ నా సినీ ప్రయాణంలో మంచి జ్ఞాపకాలు. ఎంతదూరమెళ్లినా.. ఎప్పటికైనా అవే మనతో శాశ్వతంగా ఉంటాయ"ని ఆ పోస్ట్‌లో పేర్కొంది రాశి.



# 'థర్డ్ ట్రైమెస్టర్' ఇలా ఉంటుంది.. వైరల్ అయిన దీపికా ఇన్‌స్టా స్టోరీ



గర్భిణీలకు గర్భధారణ చివరి దశలో నిద్రలేమి, అలసట, పదే పదే బాత్‌రూమ్‌కు వెళ్లాల్సి రావడం లాంటి శారీరక ఇబ్బందులు ఎదురుకావడం సహజమే. ఈ నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రస్తుతం తన 'థర్డ్ ట్రైమిస్టర్' అనుభవాలను అభిమానులతో పంచుకున్నారు. ఆమె రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గర్భంతో ఉన్న మహిళలు పడే ఇబ్బందులను వివరిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఫన్నీ రీల్‌ను ఆమె షేర్ చేశారు. నిండు గర్భిణీగా ఉన్నప్పుడు రాత్రిళ్లు నిద్రలేచి పదే పదే బాత్‌రూమ్‌కు వెళ్లడం ఎంత ఇబ్బందిగా ఉంటుందో ఆ వీడియోలో చూపించారు. సోషల్ మీడియాలో ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది.ఇక దీపికా, రణ్‌వీర్ దంపతులకు 2024 సెప్టెంబరులో తొలి సంతానంగా ఆడబిడ్డ (దువా) జన్మించిన సంగతి తెలిసిందే. బిడ్డ పుట్టిన తర్వాత నుంచి దీపిక తన పని గంటల విషయంలోనూ స్పష్టమైన నిబంధనలు పెడుతున్నారు. సినిమాల విషయానికొస్తే షారుఖ్ ఖాన్ 'కింగ్', అల్లు అర్జున్ పాన్ ఇండియా చిత్రం 'రాకా'లో దీపిక నటిస్తున్నారు. అలాగే సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ అండ్ వార్' చిత్రంలోనూ ఆమె అతిథి పాత్రలో మెరవనున్నారు.

# మీ వల్లే ఇక్కడ ఉన్నా.. భావోద్వేగానికి గురైన భాగ్యశ్రీ




'లెనిన్'లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను (Bhagyashri Borse) ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు

# 'రామాయణ'.. ట్రైలర్ విడుదల తేదీ ఇదే!



భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. అయితే, తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. "కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం" అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

ఆదివారం,జూలై,12,2026

## గోవింద నామస్మరణతో మార్మోగిన చిన్న వెంకన్న క్షేత్రం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు , రెండో శనివారం సెలవు కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి.భక్తుల రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లు కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట , ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది.వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం కల్పించారు. స్థానికులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు.క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ,సిబ్బంది ఎప్పటికప్పుడు త్రాగునీరు, వడ జావా అందజేశారు.నిత్య అన్నదాన పథకంలో వేలాదిమంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో జరిగిన శ్రీవారి నిత్య కల్యాణంలో 128 జంటలు పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. త్రినాథరావు అన్ని విభాగాల పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ద్వారకాతిరుమల టీడీపీ మండల నేతలు.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని శనివారం ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ నేతృత్వంలో ఈ బృందం ముఖ్యమంత్రిని కలిసి, పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, ద్వారకాతిరుమల మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యలరావు, రామన్నగూడెం గ్రామ టీడీపీ అధ్యక్షులు కమ్మ సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు నాదెళ్ల వెంకటేశ్వరరావు, గుండం రవి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో పెద్ద ఎత్తున కూల్ లిప్స్ స్వాదీనం





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 11:-**

మదనపల్లె పట్టణం అప్పారావు తోటలో, శనివారం సాయంత్రం పోలీసులు పెద్ద ఎత్తున గుట్కా, పాన్ పరాగ్, భారీ మొత్తంలో కూల్ లిప్స్ ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి దుకాణాలలో విస్తృతంగా సోదాలు జరిపారు. ఈ సోదాల్లో లక్షల విలువైన కూల్ లిప్స్ పట్టుబడ్డాయి.




## ఓటర్ల జాబితా సవరణలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా చూడాలి: జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి

**- మర్దగుడలో ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం**
**పంచాయతీ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్వోలు, బీఎల్ఏలు, అంగన్‌వాడీ సిబ్బంది సమిష్టి కృషి**



**అనంతగిరి జనసముద్రం న్యూస్ :జూలై 12**

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక వంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో తప్పనిసరిగా నమోదు కావాలని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి అన్నారు. అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ పరిధిలోని మర్దగుడ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడం, మార్పులుచేర్పులు చేయించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఒక్క అర్హుడి పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా అధికారులు, రాజకీయ పార్టీలు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌలాలి, విలేజ్ రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి సందీప్, బీఎల్వోలు, బీఎల్ఏలు, అంగన్‌వాడీ టీచర్ లు సచివాలయం సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఇతర వివరాల ధృవీకరణ చేపట్టారు.

అధికారులు మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ ఎన్నికల పారదర్శకతకు ఎంతో కీలకమని, ప్రజలు అవసరమైన పత్రాలతో ముందుకు వచ్చి తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమానికి విశేషంగా స్పందించి పూర్తి సహకారం అందించారు.

చివరగా చిట్టం మురళి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమని, ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి పనిచేయడం ద్వారా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజా గొంతుల అక్రమ నిర్భందాలను తీవ్రంగా ఖండిస్తున్నాం -బీజేపీ కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డీ వెంకట్ రెడ్డీ, మండల అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్, మరియు నల్ల వెంకట్ రెడ్డీ








**కీసర మండల్, మేడ్చల్ జిల్లా,జనసముద్రం న్యూస్. ఎస్ బాలకృష్ణ రెడ్డీ :**

తెలంగాణ రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యం,నిరంకుశ వైఖరి కారణంగా జవహర్నగర్ డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో గాలి,నీరు పూర్తిగా కలుషితమై, వేలాది మంది ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డీ వెంకట్ రెడ్డీ, మండల అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్, మరియు నల్ల వెంకట్ రెడ్డీ ఆందోళన వ్యక్తం చేశారు.జవహర్ నగర్ డంపింగ్ యార్డును వెంటనే తొలగించి స్థానిక ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించాలని అనేక సంవత్సరాలుగా బీజేపీ ప్రజాక్షేత్రంలో నిరంతర పోరాటం చేస్తోంది.ఈ ప్రజా సమస్యపై జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొనకుండా అడ్డుకునేందుకు నాగారం, దమ్మాయిగూడ, కీసర ప్రాంతాలకు చెందిన బీజేపీ, మరియు వివిధ పార్టీ నాయకులను,మరియు కార్యకర్తలను తెల్లవారు జామున పోలీస్లు ముందస్తు అరెస్ట్ లు చేయడం దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం..ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని,ఎన్ని అక్రమ అరెస్ట్ లు చేసిన, ఎన్ని నిర్భంధాలకు పాల్పడినా ప్రజల తరుపున పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 11**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి

ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి అలాగే మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి, జిల్లా నాయకులు జిల్లా ఎస్సీ సెల్ మోర్చా అధ్యక్షుడు ఊడుగుల యాదగిరి మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గోని సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మరింత ఎత్తుకు ఎదగాలని కోరారు.

అనంతరం మండల కేంద్రంలో బిజెపి పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనము బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకుని బిజెపి పార్టీ శ్రేణులు స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనము పండ్లు పంపిణీ చేశారు,

మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుక్కులు పెన్నుల పంపిణీ

మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బిజెపి మహిళా మోర్చా శ్రేణులు బుక్కులు పెన్నుల పంపిణీ చేశారు,

ఇట్టి కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ. మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి దుంపెన కతస్రవంతి. మండల కార్యదర్శి చింతల లహరి. బూత్ అధ్యక్షురాలు ఫజనగంటి తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి: జనసేన నాయకులు. ప్రత్యేక పూజలు నిర్వహించిన ద్వారకా తిరుమల మండల జనసేన నాయకులు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముంబైలోని ఆసుపత్రిలో శనివారం విజయవంతంగా భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో, ఆయన త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యవంతులు కావాలని కోరుతూ ద్వారకా తిరుమల మండలం, ఐ.జగన్నాథపురంలో జనసేన పార్టీ శ్రేణులు ,మండల అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, జనసేన నియోజకవర్గ నాయకురాలు దిరిసిన ఫాతిమా రాణి ఆధ్వర్యంలో స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నరసింహమూర్తి, ఫాతిమారాణి మాట్లాడుతూ..."గత దశాబ్ద కాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధపడుతున్నప్పటికీ, పవన్ కళ్యాణ్ ఏమాత్రం లెక్కచేయకుండా ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన అంకితభావం, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శం. అహర్నిశలు ప్రజల పక్షాన నిలబడే పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి ఎంతో అవసరం. భగవంతుని ఆశీస్సులతో ఆయన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది, నూతనోత్తేజంతో తిరిగి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాలని కోట్లాది మంది అభిమానులు, జనసైనికులు ఎదురుచూస్తున్నారు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జి. కొత్తపల్లి సొసైటీ డైరెక్టర్ లెగల మహం కాళీ , పెద్దిరెడ్డి బాలాజీ , కాళ్ళ పవన్ కళ్యాణ్ , నక్క హరి కృష్ణ , పసుపులేటి నరసింహ మూర్తి , పసుపులేటి జానకిరామ్ , మధ్యానపు నారాయణ స్వామి , చింత సందీప్ , తమ్మలం పల్లి సత్యనారాయణ రెడ్డి , రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 11:**
ఒంటిమిట్టశ్రీ వాసవి కోదండరామస్వామి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సంఘం తిరుపతి శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఒంటిమిట్ట ఆర్యవైశ్య నిత్య అన్నదాన పత్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## అంతిమ శ్వాస వరకు పేదలకు సహాయం చేయడమే లక్ష్యం-జామియానూరుల్లా

## ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా నిర్వాహకులు అబ్దుల్ సుభాన్





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 11:**
అంతిమ శ్వాస వరకు పేదలకు సహాయం చేయడమే ప్రధాన లక్ష్యం కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు అల్లా ఆజ్ఞను అనుసరిస్తూ పేద ప్రజలకు అనాధలకు సేవ అందించడమే ప్రధాన లక్ష్యంగా భావించి సేవ చేయాలని జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మధురసా నిర్వాహకులు వారి అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు శనివారం మలకాటి పల్లి సమీపంలోని జామియా నువ్వుల ఇస్లామిక్ ట్రస్ట్ మధుర సాలు ఒంటిమిట్ట సిద్ధపటం నందలూరు ప్రాంతాల ఇమామ్ మరియు మౌజనులతో ఖుషి సి దావత్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పేదలకు అనాధలకు వృద్ధులకు ప్రతినెల చేసే ఆర్థిక సహాయాన్ని (పెన్షన్) అందజేయడంతో పాటు అనేక రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆయుర్వేద మందులను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ అల్లా యొక్క ఆజ్ఞ మేరకు ప్రతి ఒక్కరూ దైవ ప్రార్థన చేయడంతో పాటు సహాయ గుణాన్ని కలిగి ఉండాలని మానవజన్మ ఎత్తడం ఎంతో అదృష్టమని మరి ఈ అవకాశం రాదని ఈ జన్మలో చేయాల్సిన మంచి పనులు చేసి దైవ కృప పొందాలని ఈ సందర్భంగా సూచించారు పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం అనంతరం ఉదయాన్నే సమావేశానికి హాజరైన 300 మంది పేదలకు విందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకర్మియా, సయ్యద్ మస్తాన్, మసీదుల్లో పనిచేసే మాములు, మౌజన్, మరియు వృద్ధులు వికలాంగులు నిరుపేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఉచిత భోజనాల పంపిణీ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, జూలై 11:**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం మహా అన్నదాన కార్యక్రమంలో ఈరోజు దాతలుగా గ౹రై. కళ్యాణ్ సంతోష్ కుమార్, సూరే శశి కుమార్ జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకారం అందించిన వారు వారి కుటుంబ సభ్యులు మరియు ఫ్రెండ్ సర్కిల్ వారి తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టూ వీలర్ మీద ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించండి ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల డ్రైవర్ మద్యం సేవించి ఉండటం వల్ల అటువంటి ప్రమాదాలు మనకే ఇబ్బంది కావున ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించవలెను, మహా అన్నదాన భోజనాల కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ ,చింతల శారద, వుటుకూరి వాణి ,సూరేధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి, కజ్జం రామలక్ష్మి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఊటుకూరి .వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆప్యాయతఆహ్వాన పలకరింపు కోసం కొత్త పల్లి పసుపు లేటి రాక!!



**జిల్లా ఇంచార్జి జనసముద్రంన్యూస్ తేది జూలై 11**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కొత్త పల్లి గ్రామమునకు మాజీ మంత్రి పసుపు లేటి స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు యొక్క ఆప్యాయత ప్రేమా కోసం అంతాడపంచాయతీ కొత్త పల్లికి రాక జరిగింది ఈ సందర్భంగా ప్రజలు పుష్పము లతో చిరు నవ్వులతో స్త్రీ పురుషులు ప్రేమగా ఆహ్వానముతో కూడిన స్వాగతం పలికారు.గిరిజన సంప్రదాయం ప్రకారం ప్రజలు పసుపు లేటిని గౌరవించటం జరిగిందితర్వాతకొంత సమయంప్రజలతో ముచ్చట్లు చేసి కష్టసుఖములు మాట్లాడి విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇచ్చిన అతిద్యం స్వీకరించి సంతోషంగా ప్రజలు ఇచ్చిన మర్యాదలు చూపిన ప్రేమాతో నిండిన సంతోషహృదయంతో కొన్ని గ్రామాలలో పర్యటన చేసి తిరిగి ప్రయాణంకొన సాగించారు.

## కిరణ్ కుమార్ కి నివాళి అర్పించిన మంత్రి మండిపల్లి కుటుంబ సభ్యులకు పరామర్శ

**రామాపురం జనసముద్రం న్యూస్ జులై 11**
రామాపురం మండలం నల్లగొండపల్లి గ్రామానికి చెందిన బేరింగుల చంద్రయ్య కుమారుడు కిరణ్ కుమార్ అకాల మరణం పట్ల రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కిరణ్ కుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిబేరింగులచంద్రయ్యకు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రామాపురం టిడిపి అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రైల్వే కోడూరులో ర్యాలీ నిర్వహించిన (ఎస్ ఐ ఆర్) ఈ ఆర్ ఓ..“ టి శోభన్ బాబు“.. ఎమ్మార్వో అమర్నాథ్..!




**- ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా తమ బిఎల్ఓ, ఈ ఆర్ ఓ కార్యాలయం, లేదా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించవచ్చు..!**
**- 14 తేదీకి ముగినున్న ఎస్ ఐ ఆర్ 18 సం,, నిండిన యువత తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలి..!!**

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 11**
**జన సముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కోడూరు మండలంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై ఈ ఆర్ వో టి. శోభన్ బాబు.. ఎమ్మార్వో అమర్నాథ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటర్ సేవ్ రివిజన్) కార్యక్రమాన్ని ర్యాలీ కోడూరు మండలంలో పారదర్శకంగా, నిష్పక్షికంగా నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రతి అర్హుడైన ఓటరును ఓటరు జాబితాలో నమోదు చేయడం, అనర్హుల పేర్లను తొలగించడం, అలాగే ఓటరు జాబితాను తప్పులులేని విధంగా సిద్ధం చేయడం.
ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ) ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు... ప్రజలు తమ వివరాలను సక్రమంగా అందించి, అవసరమైన పత్రాలను సమర్పించి సహకరించాలని మనవి చేస్తున్నాము.
18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి. అలాగే పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే తెలియజేయాలి...
ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే మా లక్ష్యం. ఈ ప్రక్రియలో రాజకీయాలకు అతీతంగా, పూర్తిగా నిబంధనల ప్రకారం పని చేస్తున్నాము.
ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్నా తమ బిఎల్ఓ, విఆర్ఓ కార్యాలయం లేదా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించవచ్చు.
మీ అందరి సహకారంతో ర్యాలీ కోడూరు మండలంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని ఆశిస్తున్నాను. అంటూ చెప్పుకొచ్చారు

## ఏపీఆర్జేసీ సాగర్ అలుమ్ని మీట్2026

## 1976-78 బ్యాచ్ సేవలు, స్మృతుల మారథన్, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో ఘన విజయం

**- 197678 బ్యాచ్ సేవలు, స్మృతుల మారథన్, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో ఘన విజయం**



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 11**
ఏపీఆర్జేసీ నాగార్జునసాగర్లో అలుమ్ని మీట్ ఘన విజయం
వివిధ రాష్ట్రాల నుంచి 1976-78 బ్యాచ్ 25 మంది పూర్వ విద్యార్థుల హాజరు ముఖ్య అతిథులుగా ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ పాల్గొన్నారు
ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర), విజయపురి సౌత్, నాగార్జునసాగర్లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు మరియు ఏపీ ఆర్ జె సి సాగర్ పరివార్ అలుమ్ని మీట్2026 అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నుంచి సుమారు 25 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ విద్యార్థి దశ జ్ఞాపకాలను పంచుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమానికి ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా, ఏపీఆర్ఈఐఎస్ జాయింట్ సెక్రటరీ ఉబేదుల్లా విశిష్ట అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు సూచించారు. అలాగే పూర్వ విద్యార్థులు తమ మాతృసంస్థతో అనుబంధాన్ని కొనసాగిస్తూ కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమం ప్రారంభంలో పూర్వ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికి అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్కు గార్డ్ ఆఫ్ఆనర్ నిర్వహించి, ముఖ్య అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. దీపప్రజ్వలన, ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది.
కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ కళాశాల ప్రగతి, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల విజయాలు, పూర్వ విద్యార్థుల సేవలను కొనియాడారు. అనంతరం 19761978 గోల్డెన్ జూబ్లీ బ్యాచ్ పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు.
అలుమ్ని సభ్యులు తమ విద్యార్థి జీవితంలోని మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ, ప్రస్తుత విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొని ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, జీవిత విలువలపై విలువైన సూచనలు అందించారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ప్రస్తుత విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, వివిధ విద్యాసంస్థలప్రిన్సిపాళ్లు, ఆహ్వానితఅతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారు.
చివరగా అతిథులకు, పూర్వ విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం అందరికీ భోజన విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, ఏపీ ఆర్ జె సి సాగర్ పరివార్ అలుమ్ని మీట్2026 చిరస్మరణీయంగా నిలిచింది.

## పుల్లంపేట ఖర్జూరానికి మంచి డిమాండ్.. ఎగబడుతున్న ప్రజలు..!!

## స్వచ్ఛమైన ఖర్జూరాలకు ఎగబడుతున్న ఖర్జూర ప్రియులు.. ఖర్జూరపు తోటలోనే మార్కెటింగ్ చే తున్న రైతు..!!

**తిరుపతి జిల్లా ఇన్చార్జ్ న్యూస్ జూలై 11 జనసముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం: పుల్లంపేట మండలం వత్తలూరు రోడ్డులోని సాదువారిపల్లి సమీపంలో ఉన్న ఖర్జూర తోటకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఈ తోటలో స్వచ్ఛమైన, తాజాగా కోసిన ఖర్జూర పండ్లు అందుబాటులో ఉండటంతో స్థానికులతో పాటు రాజంపేట, రైల్వే కోడూరు ప్రాంతాల నుంచి కూడా ఖర్జూర ప్రియులు తోటను సందర్శిస్తున్నారు. తమకు నచ్చిన గెలలను స్వయంగా కోసుకుని రుచి చూసి కొనుగోలు చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
తోట యజమాని తెలిపిన వివరాల ప్రకారం, ఆరు సంవత్సరాల వయస్సు కలిగిన ఖర్జూర మొక్కలను తమిళనాడు రాష్ట్రంలోని సేలం నుంచి తెప్పించి నాటారు. ఒక్కో మొక్కకు సుమారు రూ.12 వేల వరకు ఖర్చు అయిందని, ప్రస్తుతం చెట్లకు దాదాపు పది సంవత్సరాల వయస్సు ఉందని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా మంచి దిగుబడి వస్తోందని, కొంత రాతి నేల ఉన్నప్పటికీ పండ్ల నాణ్యత, రుచి ఎంతో మెరుగ్గా ఉందని చెప్పారు.
మొత్తం 80 ఖర్జూర మొక్కలను నాటామని, ఇప్పటికీ పెట్టుబడి పూర్తిగా తిరిగి రాలేదని రైతు పేర్కొన్నారు. అయినప్పటికీ నూతన పంటల సాగుపై తమకు నమ్మకం ఉందని, ఇలాంటి వినూత్న వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రభుత్వం ప్రోత్సహించి అవసరమైనసహాయం అందించాలని కోరారు...ఖర్జూర పండ్లు కొనుగోలు చేస్తున్న ఓ కస్టమర్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది ఈ తోటకు వచ్చి స్వయంగా నచ్చిన గెలలను కోసుకుని కొనుగోలు చేస్తున్నానని తెలిపారు. ఇక్కడ లభించే ఖర్జూరాలు ఎంతో తాజాగా, సహజ రుచితో ఉంటాయని, తోటలోనే కోసుకుని తినడం ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోందని సంతోషం వ్యక్తపరుస్తూ చెప్పుకొచ్చారు.. ఖర్జూర పండు కొనడానికి వచ్చిన కస్టమర్లను అడిగితే మేము నాలుగైదు తపాలు ఇక్కడికే వచ్చి స్వచ్ఛమైన ఖర్జూర పండుని తీసుకెళు న్నాము మా పిల్లలు గాని మేము గాని చాలా బాగా తింటున్నాము చాలా రుచిగా కూడా ఉంది ఇటువంటి రుచి పట్టణంలో అమ్మే చోటా ఉండదు ఎందుకంటే వారికి కెమికల్ ఉపయోగిస్తారు కనుక ఇక్కడ చెట్టు నుంచి మన కళ్ళ ముందరే కటింగ్ చేసి కాటు పెట్టి ఇస్తారు కనుక మాకు చాలా సంతోషంగా ఉంది అంటూ చెప్పుకొచ్చారు..




## కుక్కునూరు మండల కేంద్రంలో బిజెపి కార్యవర్గ సమావేశం.

## మండలంలో పలు సమస్యలపై చర్చ.





**కుకునూరు 11 జులై 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**
కుక్కునూరు మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తల కార్యవర్గ సమావేశం కుక్కునూరు మండల అధ్యక్షుడు కేవీఎన్ దొర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు కుక్కునూరు మండలంలో పలు గ్రామాల్లో గల సమస్యలు వాటి సాధనకు పార్టీ తరపున చేయవలసిన కృషి గురించి చర్చించడం జరిగింది. ప్రధానంగా కుకునూరు మండల కేంద్రం నుండి ఉదయం 5 గంటలకు నడిపే రాజమండ్రి బస్ సర్వీసును రద్దు చేయటంతో మండల ప్రజలు పడుతున్న ఇబ్బందిని గుర్తించి అట్టి సర్వీసును మరల పునరుద్ధరించే విషయం గురించి పార్టీ తరపున కృషి చేయాలని తీర్మానించడం జరిగింది. అలాగే ఈ వర్షాకాల సమయంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకునే విషయం గురించి అధికారులకు విజ్ఞప్తులు తెలియజేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. మండలంలో అన్ని గ్రామాలలో పర్యటించి గ్రామ గ్రామాన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం దిశగా కృషి చేయాలని మండల కమిటీ సభ్యులు కార్యకర్తలు తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, కార్యదర్శులు వేముల శేషగిరిరావు, చెరువు కట్ల సతీష్ కుమార్, తంగేళ్లపల్లి నాగేశ్వరరావు, యువ మోర్చా నాయకులు బొల్లు చైతన్య, ఎస్టీ మోర్చా నాయకులు మడకం నాగు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది